RNI: TELTEL12349

# మన సాక్షి

గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 3-7 - 2024 పేజీలు : 6

Digital Edition

## వారి కుటుంబాలకు రూ. కోటి చొప్పున ఆర్థిక సాయం చేయండి: వైఎస్ జగన్



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

లద్దాఖ్ వరదల్లో ప్రాణాలు కోల్పోయిన ఏపీజవాన్ల కుటుంబాలకు కోటి చొప్పున ఆర్థిక సహాయం చేయాలని వైఎస్ఆర్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్జగన్మోహన్రెడ్డి ఏపీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం(జులై1) ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

## ఇక నుంచి ఆన్‌లైన్‌లో సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల స్వీకరణ

ప్రజా గొంతుక న్యూస్ హైదరాబాద్:

ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) దరఖాస్తులను ఇక నుంచి ఆన్ లైన్ లో స్వీకరించనున్నారు. సీఎంఆర్ఎఫ్ నిధులు పక్కదారి పట్టకుండా పారదర్శకతతో నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇందు కోసం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో వెబ్ సైట్ ను రూపొందించారు. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ వెబ్ సైట్ ను మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ నిధులు పక్కదారి పెట్టిన నేపథ్యంలో ఈ విధానాన్ని రూపొందించారు. ఇక ముందు ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తులను ఈ వెబ్ సైట్ లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.సీఎంఆర్ఎఫ్ కోసం తమ వద్దకు వచ్చే వారి వివరాలు తీసుకుని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు తమ సిఫార్సు లేఖ ను జత చేసి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అప్లికేషన్ లో సంబంధింత దరఖాస్తు దారుల బ్యాంక్ అకౌంట్ నెంబర్ తప్పనిసరిగా ఇవ్వాలి. అప్‌లోడ్ చేసిన తర్వాత సీఎంఆర్ఎఫ్ కు సంబంధించిన ఒక కోడ్ ఇస్తారు. ఆ కోడ్ ఆధారంగా ఒరిజినల్ మెడికల్ బిల్లులను సచివాలయంలో అందజేయాల్సి ఉంటుంది. ఆన్ లైన్ ద్వారా అప్లికేషన్ ను సంబంధిత ఆస్పత్రులకు పంపించి నిర్ధారించుకుంటారు. అన్ని వివరాలు సరిగ్గా ఉంటే సీఎంఆర్ ఎఫ్ అప్లికేషన్ ను ఆమోదించి చెక్ ను సిద్ధం చేస్తారు. చెక్ పైన తప్పని సరిగా దరఖాస్తుదారుడి అకౌంట్ నెంబర్ ను ముద్రిస్తారు. దీని వల్ల చెక్ పక్కదారి పట్టే అవకాశం ఉండదు. ఆ తర్వాత ప్రజాప్రతినిధులు చెక్ లను స్వయంగా దరఖాస్తుదారులకు అందజేస్తారు. ఈ నెల 15 తర్వాత సీఎంఆర్ఎఫ్ ధరఖాస్తులను ఆన్ లైన్ ద్వారా మాత్రమే స్వీకరిస్తారు.

## బి ఆర్ ఎస్ పార్టీ జడ్పీ చైర్మన్లతో ఆత్మీయ సమావేశం

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్::

తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ ఈ సారి మళ్ళీ అధికారంలోకి వచ్చి మరో 15 ఏళ్ళు అధికారంలో ఉంటుందని బిఆర్ఎస్ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు..



కాంగ్రెస్ పార్టీకి ఒక లక్షణం ఉందని, ఒకసారి అధికారంలోకి వస్తే పిచ్చి పిచ్చి పనులన్నీ చేసి ప్రజల చేత ఛీ అనిపించుకునేలా వాళ్ళు ప్రవర్తిస్తారని పేర్కొన్నారు. గతంలో ఎన్ టి ఆర్ పాలన తర్వాత మళ్ళీ అలాగే జరిగిందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ జడ్పీ చైర్మన్లతో మంగళవారం ఎర్రవెల్లి లోని వ్యవసాయ క్షేత్రంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో జడ్పీ చైర్మన్లు అందరూ రాష్ట్రం అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని , విజయవంతంగా పదవీ కాలాన్ని పూర్తి చేసినందుకు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు . భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు . ప్రజా జీవితంలో ఒకసారి నిలిచిన తర్వాత అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల కోసం పని చేసేటోళ్లే నిజమైన రాజకీయ నాయకులని అన్నారు . పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో అన్నీ సవ్యంగా నడిచాయని పేర్కొంటూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కరెంటు , తాగు నీటి ఇబ్బందులతో పాటు శాంతి భద్రతల సమస్య తలెత్తి మతకల్లోలాలు కూడా చెలరేగడం బాధ కలిగిస్తున్నదని అన్నారు. అప్పుడు ఉన్న అధికారులే ఇప్పుడు ఉన్నప్పుడు శాంతి భద్రతల సమస్య ఎందుకు వస్తున్నదో ఆలోచించాలన్నారు . గతంలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని పదేళ్లలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసి చూపించిందని పేర్కొన్నారు . పార్టీ నాయకులను సృష్టిస్తుంది కాని నాయకులు పార్టీని సృష్టించరని , మంచి యువనాయకత్వాన్ని తయారు చేస్తామని పేర్కొన్నారు . అత్యున్నత పదవులు అనుభవించి పార్టీని వీడుతున్న వారిని నాలుగు రోజులు పదవులు లేకపోతే ఉండలేరా? అని ప్రజలే అసహించు కుంటున్నారని అన్నారు . రాజకీయాల్లో ఉన్న వాళ్లకు సౌజన్యం , గాంభీర్యం ఉండాలని అలా కాకుండా కొందరు కేసీఆర్ ఆనవాళ్లను చెడిపేస్తామంటున్నారని కేసీఆర్ తెలంగాణ తెచ్చిండు కాబట్టి మరి దాన్నే చెడిపేస్తరా అని ప్రశ్నించారు .తాము అధికారంలోకి వచ్చినంక గతంలో వై ఎస్ అమలు చేసిన ఆరోగ్యశ్రీ , ఫీజు రీ అంబర్స్ మెంట్ పథకాలను పేర్లు మార్చకుండా ఇంకా బాగా అమలు చేశామని గుర్తు చేశారు . తెలంగాణ వచ్చే నాటికి చెట్టుకొకడు పుట్టకొకడు అయ్యిండనే బాధతో వ్యవసాయాన్ని స్థిరీకరణ చెయ్యాలని రైతుబంధు పథకాన్ని అద్భుతంగా రైతులందరికీ అందించామన్నారు . ఇప్పుడు ఉన్న ప్రభుత్వం రకరకాల కారణాలతో అసలు ఆ పథకానికే ఎగనామం పెట్టె ప్రయత్నం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఏడాది పొడవునా పంటలను సాగు చేస్తూనే ఉంటారని సాగు లెక్కలు ఇతరత్రా కారణాలు చూపుతూ రైతుబంధు ను అమలు చేస్తే అవినీతి మొదలైతదని అన్నారు . మళ్ళీ బి ఆర్ ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని కొంచెం సమన్వయంతో ఓపిక పట్టాలని అన్నారు . మరో రెండేళ్లలో నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ జరిగే అవకాశం ఉందని తెలంగాణలో నియోజకవర్గాల సంఖ్య 160 వరకు పెరగొచ్చని అన్నారు . మహిళలకు కూడా ఎక్కువ అవకాశాలు వస్తాయన్నారు . తెలంగాణ పునర్నిర్మాణం ఇంకా జరగాల్సి ఉన్నదని ఈ సారి బి ఆర్ ఎస్ తరపున ఎవరికి బీ ఫామ్ దక్కితే వాళ్లదే విజయమన్నారు . స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కొంచెం కష్టపడితే మంచి ఫలితాలు వస్తాయన్నారు . పార్టీ అన్ని స్థాయిల్లోని కమిటీల ఏర్పాటు ప్రక్రియను త్వరలో పూర్తి చేస్తామన్నారు . సోషల్ మీడియాను కూడా పటిష్టంగా తయారు చేస్తామన్నారు . బంగ్లాదేశ్ లో హష్మీ అనే ఒక ప్రొఫెసర్ పేద మహిళల కోసం 71 వేల పొదుపు సంఘాలను ఏర్పాటు చేసి వారిని ఆదుకున్న విధానం గురించి , జీరో పొల్యూషన్ నగరాల్లో అక్కడి మేయర్లు ప్రజల్లో మమేకమైన విధానం గురించి కేసీఆర్ వివరించారు . జడ్పీ చైర్మన్లను ఘనంగా సన్మానించిన బి ఆర్ ఎస్ అధినేత తెలంగాణ రాష్ట్రంలోని బి ఆర్ ఎస్ జడ్పీ చైర్మన్లను బి ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ గారు ఎర్రవెల్లి లోని వారి నివాసంలోశాలువా కప్పి ఘనంగా సన్మానించారు . కుటుంబ సభ్యులతో సహా ఈ సమావేశానికి ఆహ్వానించడంతో జడ్పీ చైర్మన్లు వారి కుటుంబ సభ్యులు కేసీఆర్ గారితో కలిసి ఫోటోలు దిగారు . ఈ సందర్భంగా కేసీఆర్ జడ్పీ చైర్మన్లను పేరు పేరునా పలకరించారు . ఆయా జిల్లాల్లో జరిగిన అభివృద్ధిలో భాగం పంచుకుని మంచిగ పని చేసినందుకు వారిని అభినందించారు . బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జడ్పీ చైర్మన్లు కుటుంబ సభ్యులతో వారి యోగ క్షేమాలను చర్చిస్తూ ఎక్కువ సేపు గడిపారు . ప్రతి ఒక్కరినీ పేరుపేరునా పలకరించారు . భోజన సమయంలో అందరితోనూ ఆత్మీయంగా సంభాషిస్తూ కనిపించారు . సమావేశం అనంతరం కేటీఆర్ జడ్పీ చైర్మన్లందరికీ యాదాద్రి ప్రసాదంతో పాటు జ్ఞాపికలను అందజేశారు. కుటుంబ సభ్యులతో కలిసి పార్టీ అధినేత కేసీఆర్ గారిని కలవడం సంతోషంగా ఉందని జడ్పీ చైర్మన్లు , వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు . జడ్పీ చైర్మన్ల ఆత్మీయ సమావేశంలోబి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి , మాజీ మంత్రి , ఎమ్మెల్యే జి.జగదీష్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యేలు ఆశన్నగారి జీవన్ రెడ్డి , బాల్క సుమన్ , గండ్ర వెంకట రమణారెడ్డి , పైళ్ల శేఖర్ రెడ్డి , చిరుమర్తి లింగయ్య , బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గ్యాదరి బాలమల్లు , మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి , వంటేరు ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## వరదల్లో చిక్కుకున్న వారిని కాపాడిన ఐఏఎఫ్



మన సాక్షి గొంతుక డెస్క్:

అస్సాంనువరదలుముంచెత్తుతున్నాయి. భారీ వరదలకు రాష్ట్రంలోని దిబ్రూఘర్‌కు ఉత్తరాన బ్రహ్మపుత్ర మధ్యలో ఉన్న చిన్న ద్వీపంలో 13 మంది మత్స్యకారులు చిక్కుకున్నారు. భారత వైమానిక దళం (ఐఏఎఫ్) వారిని రక్షించినట్లు అధికారులు మంగళవారం తెలిపారు. హెలికాప్టర్ జూలై 2న సవాలుతో కూడిన వాతావరణ పరిస్థితులలో రెస్క్యూ ఆపరేషన్ విజయవంతంగా చేపట్టినట్లు వెల్లడించారు. అనంతరం మత్స్యకారులకు ప్రథమ చికిత్స అందించారు.

## తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు దోస్త్....మీటింగ్..షురూ



మన సాక్షి గొంతుక డెస్క్::

తెలంగాణ మధ్య గత పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించుకునేందుకు ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ముందడుగు వేశారు. తొలుత ఏపీ సీఎం చంద్రబాబు సమావేశానికి ప్రతిపాదించగా.. అందుకు తాజాగా రేవంత్ రెడ్డి కూడా అంగీకారం తెలిపారు. విభజన చట్టంలో ఇరు రాష్ట్రాల మధ్య పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం చంద్రబాబు ప్రతిపాదించిన సమావేశానికి తాను అంగీకరిస్తున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం తరపున చంద్రబాబును తాము సాదరంగా ఆహ్వానిస్తున్నామని తెలిపారు. జూలై 6న హైదరాబాద్‌లోని మహాత్మాజ్యోతిరావు పూలే భవన్‌లో సమావేశం ఏర్పాటు చేసుకొందామని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి అధికారికంగా తన అంగీకారాన్ని ఓ లేఖ ద్వారా చంద్రబాబుకు పంపారు. ఎక్స్‌లో ఓ పోస్టు కూడా చేశారు."ఏపీ అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో అఖండ విజయం సాధించినందుకు శుభాకాంక్షలు. నాలుగోసారి ముఖ్యమంత్రి అయిన మీరు ఎంతో ప్రత్యేకత చాటుకున్నారు. ఈ టర్మ్‌లో మీరు మరింత మంచి పాలన అందించాలని కోరుకుంటున్నాను. జరగబోయే ముఖాముఖి సమావేశంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులుగా నేను మీ అభిప్రాయాలను గౌరవిస్తాను. విభజన చట్టంలో ఇరు రాష్ట్రాల మధ్య ఉన్న పెండింగ్ అంశాలు పరిష్కరించుకోవడం చాలా ముఖ్యం. ఇది జరగడం కోసం నేరుగా కూర్చొని మాట్లాడుకుంటనే మంచిది. పరస్పరం ఆలోచనలు పంచుకోవడం, సమస్యల పరిష్కారం కోసం ఉత్తమమైన మార్గాలను అన్వేషించాలి" అని రేవంత్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు

## లక్షలాది మంది విద్యార్థుల భవిత ప్రమాదంలో

## విపక్ష నేత రాహుల్గాంధీ



మన సాక్షి గొంతుక డెస్క్:

ఢిల్లీ: పార్లమెంటు సమావేశాలు సోమవారం ఊహించినట్టుగానే నీట్ దుమారానికి వేదికగా మారాయి. అది కేవలం పరీక్షగా మారిపోయిందని, ప్రతిభావం తులైన విద్యార్థుల భవిష్యత్తుకు సమాధి కడు తోందని విపక్ష నేత రాహుల్గాంధీ ఆవేదన వెలి బుచ్చారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్ సభలో ఆయన గంటా 40 నిమిషాల పాటు మాట్లాడారు. అయితే వివక్ష నేత హెూదాలో రాహుల్ చేసిన తొలి ప్రసం గమే సభలో తీవ్ర దుమారం రేపింది. లక్షలాది మంది విద్యార్థుల భవిత ప్రమాదంలో పడ్డా మోదీ సర్కారుకు చీమ కుట్టినట్టు కూడా లేదం

టూ ఆయన దుయ్యబట్టారు. ఆ క్రమంలో చేసిన 'హిందూ' వ్యాఖ్యలు తీవ్ర కలకలానికి దారి తీశాయి. "తాము హిందువులమని చెప్పుకునే వాళ్లు నిరంతరం హింసా ద్వేషాలను, అవాస్తవాలను వ్యాప్తి చేయడంలో మునిగి తేలు తున్నారు అంటూ రాహుల్ తీవ్ర విమర్శలు చేయడంతో సభలో కాక రేగింది. అధికార బీజేపీ సభ్యులంతా వాటిని తీవ్రంగా ఖండిం చారు.

## ముఖ్యమంత్రి తో నోకియా మేనేజ్‌మెంట్ భేటీ

మన సాక్షి గొంతుక డెస్క్::

నోకియా ఎంటర్‌ప్రైజెస్ మేనేజ్‌మెంట్ హెడ్ మార్టిన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి తో మర్యాదపూర్వకంగా భేటీ అయింది. సచివాలయంలో జరిగిన ఈ భేటీలో నోకియా గ్లోబల్ బిజినెస్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ వెంకట్ ఎస్ నారాయణయ్య, సేల్స్ గ్లోబల్ హెడ్ మయాంక్ భాటియా, ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్స్ ఇండియా సేల్స్ మేనేజర్ రాకేష్, క్వాడ్జెన్ చైర్మన్ సీఎస్ రావు, యూఎస్ఎం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ పద్మజ, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## ఇక్కడ కాలు పెట్టాలంటే.. వెన్నులో వణుకు పుట్టాలి: సీఎం రేవంత్ రెడ్డి



మన సాక్షి గొంతుక డెస్క్:

హైదరాబాద్: సామాజిక నేరగాళ్లను తరిమి కొడదాం

తెలంగాణ ప్రజలు దేనికీ బానిసలు కావొద్దుఇదీ సామాజిక చైతన్య ఉద్యమాలగడ్డడ్రగ్స్, మాదక ద్రవ్యాల ద్వారా సమాజం సర్వ నాశనంమర్డర్, రేప్ తీవ్రమైన నేరాలుఇప్పుడు సైబర్ నేరాలు, డ్రగ్స్ పెను సవాళ్లుఇకపై ప్రతి సినిమాకు ముందు రెండు నిమిషాల అవగాహన వీడియో తప్పనిసరిఆ వీడియోలు తీసే బాధ్యత ఆ డైరెక్టర్లకు అప్పగిస్తాంపోలీసులకు ప్రతిభ ఆధారిత పదోన్నతులు, ప్రోత్సాహకాలుసైబర్ సెక్యూరిటీ వాహనాల ప్రారంభంలో సీఎం రేవంత్ రెడ్డిగంజాయి మత్తులో నేరాలు అధికంగా జరుగుతున్నాయని అభిప్రాయపడ్డారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . వాటిని అరికట్టేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పోలీస్ లను కోరారు.. . నేరాలు అరికట్టేందుకు కృషి చేసిన అధికారులకు ప్రత్యేక గుర్తింపునిస్తామని హామీ ఇచ్చారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆయన నేడు టిజి న్యాబ్, సైబర్ కంట్రోల్ వాహనాలను లాంచనంగా ప్రారంభించారు.. అనంతరం నార్కొటిక్ బ్యూరో ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను తిలకించారు. అనంతరం పోలీస్ ఉన్నతాదికారులతో మాట్లాడుతూ, డ్రగ్స్, సైబర్ క్రైమ్ సమాజాన్ని పట్టి పీడిస్తున్నాయని తెలిపారు. మీడియా కూడా వీటిపై ఫోకస్ పెంచాలని రిక్వెస్ట్ చేశారు.తెలంగాణ లో నేరస్తులు కాలు పెట్టాలంటే.. వెన్నులో వణుకు పుట్టాలని అన్నారు.. సామాజిక నేరగాళ్లను తరిమి కొట్టాలని పిలుపు ఇచ్చారు రేవంత్ .. ఇది సామాజిక చైతన్య ఉద్యమాల గడ్డ అని అంటూ తెలంగాణ ప్రజలు దేనికీ బానిసలు కావొద్దని హితవు పలికారు. డ్రగ్స్, మాదక ద్రవ్యాల ద్వారా సమాజం సర్వ నాశనమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.మీరు ఎంతో తీసుకుంటున్నారు%॰% మాకు కొంత ఇవ్వండి..మర్డర్, రేప్ తీవ్రమైన నేరాలని ఇప్పుడు వాటికి తోడు సైబర్ నేరాలు, డ్రగ్స్ పెను సవాళ్లు గా మారాయన్నారు ముఖ్యమంత్రి. డ్రగ్స్ నియంత్రణ కోసం చిరంజీవి వీడియో సందేశం పంపారని.. డ్రగ్స్ నియంత్రణకు అలాంటి వాళ్లు చాలా మంది ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజం నుంచి ఎంతో తీసుకుంటున్న సినిమా వాళ్లు తిరిగి కొంతైనా ఇవ్వాల్సిందే అని రేవంత్ రెడ్డి అన్నారు. సమాజాన్ని కాపాడే బాధ్యత సినీ ఇండస్ట్రీపై ఉందని తెలిపారు. థియేటర్లలో డ్రగ్స్ నియంత్రణ కోసం ఉచితంగా వీడియో ప్రదర్శించాలన్నారు. అలాగే సందేశాత్మకంగా ఉండే వీడియోలు దర్శకులు తీయాలని కోరారు. ప్రతి ప్రతి సినిమాకు ముందు 2ని. అవగాహన వీడియో తప్పనిసరిగా ప్రదర్శించాలని ఎగ్జిబిటర్స్ కోరారు

## 2 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలి



ఏబీవిపి జిల్లా కన్వీనర్ తోట హృతిక్ సాయి
మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసి ఉద్యోగాల భర్తీ చేయాలని ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్ సాయి అన్నారు.ఏబివిపి జనగామ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జనగామ చౌరస్తాలో డిగ్రీ కళాశాల విద్యార్థులతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ సంధర్భంగా హృతిక్ సాయి మాట్లడుతూ ప్రభుత్వం మారి 7 నెలలు అయినప్పటికీ కాంగ్రెస్ పాలనలో కూడా విద్యార్థి,నిరుద్యోగుల సమస్యలపై ఏ ఒక్కరోజు కూడా మాట్లాడిన దాఖలాలు లేవని,మెగా డిఎస్సీ వేస్తామని మాటల పేరుతోనే కోటలు కడుతున్నారని అన్నారు.అలాగే రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఎప్పుడు విడుదల చేస్తోరో అని ఎందరో నిరుద్యోగులు కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారని అన్నారు.ఈ యొక్క నిరుద్యోగ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఖాళీగా ఉన్న 25 వేల పోస్టులతో మెగా డిఎస్సీ ని వెంటనే ప్రకటించాలన్నారు.అలాగే 2 లక్షల ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ విడుదలతో పాటు, యుపిఎస్సి తరహాలో జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయాలన్నారు.గ్రూప్ -2,గ్రూప్-3 పోస్టుల భర్తీలను పెంచాలి అని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందన్నారు.లేనియెడల రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటుపల్లి కార్తీక్,దొంగని వంశీ,దేవులపల్లి నితీష్ , హర్షవర్ధన్,ఉదయ్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే



మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి కాప్రా

అధికారులు చిత్త శుద్ధితో పనిచేసి ఉప్పల్ నియోజకవర్గాన్ని రాష్ట్రం లోనే నంబర్ 1 నియోజకవర్గం గా తీర్చిదిద్దాలని ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు అన్నారు.మంగళవారం ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం లో ఉప్పల్ సర్కిల్ %ఱజ% ఆంజనేయులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన అన్ని విభాగాల సమీక్ష సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అధికారులు అందరూ తమ డివిజన్ల లో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో స్టాండింగ్ కమిటీ మెంబర్ చిలుక నగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ %ఱజు% నాగేందర్ తో పాటు వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తాసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన బిజెపి నాయకులు



మన సాక్షి గొంతుక న్యూస్
గండీడ్ జూలై 2

1. గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో 1:100 ప్రకారం క్వాలిఫై చేయాలి.
2. గ్రూప్ 2 గ్రూప్ 3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలి.
3. 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలి.ప్రస్తుత డీఎస్సీ పరీక్ష తేదీలను పోస్ట్ పోన్ చేసి నూతన తేదీలను ప్రకటించాలి.
4. అన్ని నియామకాల్లో మహిళా అభ్యర్థుల కి 33% రిజర్వేషన్ ను కేటాయించాలి
5. జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలి.
6. నిరుద్యోగులకు నిరుద్యోగభృతి అమలు చేయాలి.

ఈ కార్యక్రమాన్ని విజయవయ్య మండల అధ్యక్షులు టైగర్ రవీందర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏ.వి.రాములన్న అసెంబ్లీ కో కన్వీనర్ శంకర్ నాయక్ గండేడ్ మండల అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి జిల్లా గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి ప్రభునాయక్ జనరల్ సెక్రెటరీ నరహరి రెడ్డి రాజు మోహన్ గౌడ్ బీజేవైఎం మండల అధ్యక్షులు టైగర్ రవీంద్ర ఓబీసీ ఉపాధ్యక్షులు చిట్యాల కేశవులు కిసాన్ మోర్చా మండలాధ్యక్షులు సంటెం వెంకటయ్య సోషల్ మీడియా కన్వీనర్ నరేష్. ఉపాధ్యక్షులు మల్కయ్య. భద్రేశ్వర్. బిజెపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



3 జులై మనసాక్షి గొంతుక

ఆత్మకూరు మండల కేంద్రంలోని టీజేయూ కార్యాలయంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షానూర్ బాబా ఆదేశాల మేరకు టీజేయూ మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు పేరుకు మాత్రమే ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చి పంపిణీకి నోచుకోక పోవడం చాలా బాధాకరమని అన్నారు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేక చోరువ తీసుకొని అక్రిడేషన్ కార్డ్ ఉన్న లేకున్నా వర్కింగ్ జర్నలిస్టుల అందరికి,ఇండ్ల స్థలాలు కేటాయిస్తూ వారికి మీ చేతుల మీదుగా పట్టాలు అందజేయాలని కోరారు,జర్నలిస్టుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు,ఈ కార్యక్రమంలో టీజేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,టీజేయూ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్,టీజేయూ జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు, టీజేయూ జిల్లా సహాయ కార్యదర్శి నోముల రవీందర్ రెడ్డి,టీజేయూ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ అజీజ్ , గొట్టిపర్తి శ్రీనివాస్,టీజేయూ మండల అధ్యక్షుడు గడ్డం నాగరాజు,టీజేయూ మండల కార్యదర్శి మేడి శ్రీనివాస్,టీజేయూ మండల కోశాధికారి కట్టెకోల రమేష్ ,టీజేయూ మండల కార్యవర్గ సభ్యులు గుర్రం సురేష్, దంతూరి సుమలత తదితరులు పాల్గొన్నారు .

## దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణను జయప్రదం చేయండి



కురుమ సంఘం పట్టణ అధ్యక్షులు బాల్దే మల్లేశం కురుమ

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు,తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి జూలై 4 న స్థానిక జనగామ జిల్లా కేంద్రంలో దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణను జయప్రదం చేయవలసిందిగా కురుమ సంఘం పట్టణ అధ్యక్షులు బాల్దే మల్లేశం కురుమ ఛలో జనగామ పిలుపునిచ్చారు.జులై 04 న జనగామ పట్టణ కురుమ సంఘం ఆధ్వర్యంలో కళ్లెం రోడ్డు కమాన్ వద్ద నిర్వహించే విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య కురుమ,ఎమ్మెల్సీ కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎగ్గె మల్లేశం కురుమ,జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొంటున్నారని అన్నారు.కావున జిల్లాలోని కురుమలు ప్రముఖులు,అన్ని పార్టీల రాజకీయ నాయకులు అందరూ పాల్గొని దొడ్డి కొమరయ్య విగ్రహానికి నివాళులు అర్పించాల్సిందిగా కోరనైనది.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు కంచె రాములు,కార్యదర్శి జాయమల్లేష్, కురుమ సంఘం పట్టణ కార్యదర్శి జుకంటి శ్రీశైలం,కోశాధికారి కేమిడి ఉపేందర్,గౌరవాధ్యక్షులు మోటె శ్రీశైలం,కోపా అధ్యక్షులు కర్రె కృష్ణ,కోశాధికారి యేంద్రు వైకుంఠం,కురుమ యూత్ జిల్లా అధ్యక్షులు సెవెల్లి మధు,కౌన్సిలర్ కర్రె శ్రీను,పట్టణ ఉపాధ్యక్షులు దయ్యాల శ్రీనివాస్,జెట్ట యాదగిరి, కర్రె రాములు,బాల్దే సత్తయ్య, సహాయ కార్యదర్శి దేవర ఉపేందర్, జుకంటి మధు,మంగ శ్రీశైలం, కార్యవర్గ సభ్యుల కళ్లేపల్లి నర్సింహా,బాల్దే యోగేష్,బండ సందీప్,తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి బీజేవైఎం డిమాండ్



మనసాక్షి గొంతుకఆత్మకూరు

ఆత్మకూరు మండల బీజేవైఎం యువ మోర్చా ఆధ్వర్యంలో మండల ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది, తెలంగాణ రాష్ట్రంలో తీవ్రతరమైన నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని అలాగే గ్రూప్ 1 విషయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం 1:100 ప్రకారం మెయిన్ ఎగ్జామ్ కి అభ్యర్థులను అర్హతను పెంచాలి.అలాగే గ్రూప్ 2,3 పోస్టులను పెంచి నోటిఫికేషన్ ను ఇవ్వాలి.అలాగే ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ పరీక్షల తేదీలను వాయిదా వేసి మెగా డీఎస్సీ ని ప్రకటించాలి అని డిమాండ్లను మండల తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి మండల అధ్యక్షుడు ఫైళ్ళ ప్రశాంత్ బిజెపి మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్,మండల నాయకులు పరకాల రాంబాబు,బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి లోడి మహేష్ గౌడ్,బీజేవైఎం ఉపాధ్యక్షులు ఆకుల రవీందర్ బీజేవైఎం మండల అధికార ప్రతినిధి పోన్నగాని సూర్య ప్రకాష్,సోషల్ మీడియా మండల కన్వీనర్ బండారి సాయి,బోజ్జ పవన్,వనం మధు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

## ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి ఆవు మృతి



మన సాక్షి గొంతుక/జనగామ రూరల్:

కరెంట్ షాక్ తో ఆవు మృతి చెందిన సంఘటన మండలంలోని ఓబుల్ కేషవాపురం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది.బాధిత రైతు పగిడిపల్లి విజయలక్ష్మి నర్సయ్య లు తెలిపిన వివరాల ప్రకారం తన వ్యవసాయ పొలంలో ఆవు ను గడ్డి మేపుతుండగా ట్రాన్స్ఫార్మర్ తక్కువ ఎత్తులో ఉండటంతో ప్రమాదవషాత్తు విద్యుత్ షాక్ తగిలి ఆవు మృతి చెందినట్లు తెలిపారు.దాని విలువ 80 వేలు ఉంటుందని,వ్యవసాయ ఆధారితంగా జీవనం సాగిస్తున్న తనకు ఆవు మృతితో తీవ్ర నష్టం వాటిల్లిందని ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరారు.కాగా ట్రాన్ఫర్మర్ ను తక్కువ ఎత్తులో నిర్మించడంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం ఉందని,ఇలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.సమీప రైతులు నిమ్మ శ్రీకాంత్ రెడ్డి,నక్క కరుణాకర్,కొప్పుల బడికే సత్యనారాయణ ఉన్నారు.

## సాయి కృష్ణ కాలనీ సమస్యల పైన ఎమ్మెల్యేకి వినతిపత్రం ఇస్తున్న బాలకృష్ణ



మన సాక్షి గొంతుగా న్యూస్ ప్రతినిధి కాప్రా

రామంతపూర్ సాయి కృష్ణ కాలనీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఉప్పల్ జిహెచ్ఎంసి కార్యాలయంలో ఉప్పల్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించారు డిప్యూటీ కమిషనర్ జలమండలి జిఎం అధ్యక్షతన ఏర్పడు చేసిన అన్ని విభాగాల సమీక్ష సమావేశం లో ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే హాజరయ్యారు జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కాలనీలో ముఖ్యమైన సమస్యలు భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి నల్ల బిల్లులు అధిక మొత్తంలో నల్ల బిల్లులు వేస్తున్నారు హౌస్ పర్మిషన్, ప్రాపర్ టాక్స్, హౌస్ నెంబర్, వచ్చేటట్టు చేయాలని కోరడం జరిగింది సాయి కృష్ణ కాలనీ జిహెచ్ఎంసి లో కలపాలని కాలనీవాసులు కోరడం జరిగింది జిహెచ్ఎంసి అధికారులు స్పందిస్తూ స్థానిక అధికారులతో చర్చించి పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం కాలనీవాసులు ,బాలకృష్ణ ,రఫిక్ ,జలీల్ పరశురాములు ,నాగరాజు ,మోహన్ రాము బాలకృష్ణ ,శ్రీనివాస్ ,కాలనీ వాసులు ప్రజావాణిలో పాల్గొన్నారు

## మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్



మనసాక్షి గొంతుక, జూలై 02. (చెన్నూర్)

చెన్నూరు నియోజకవర్గం కోటపల్లి మండలం ఈరోజు 75వ వనకోత్సవము మొక్కల నాటే కార్యక్రమంలో గౌరవ మంచిర్యాల జిల్లా కలెక్టర్ శ్రీ దీపక్ కుమార్ గారితో కలిసి కోటపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న కోటపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు మంత్రి సురేఖ రామయ్య ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డిఏ కిషన్,ఎంపీడీవో ఆకుల భూమన్న,ఎంఈఓ తిరుపతి రెడ్డి,ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ కృష్ణమూర్తి,ఏపీఓ బాలయ్య,ఎం పి ఓ ములుకల్ల సత్యనారాయణ రెడ్డి,ఏపీఎం వెంకటేశ్వర్లు,ఈజీఎస్ సిబ్బంది,టెక్నికల్ అసిస్టెంట్స్,ఉపాధ్యాయులు స్కూల్ పిల్లలు,పాల్గొని పాఠశాల చుట్టూ ఆవరణలో మొక్కలు నాటారు.

# నిరుద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలి

## శంషాబాద్ బీజేవైఎం ఆధ్వర్యంలోఎమ్మార్వోకు వినతిపత్రం అందజేత

శంషాబాద్ బీజేవైఎం మేకల ఆనంద్ ముదిరాజ్

మన సాక్షి గొంతుక /జులై 2/రంగా రెడ్డి జిల్లా బ్యూరో





శంషాబాద్ బీజేవైఎం మండల్ అధ్యక్షులు బుక్క ప్రవీణ్ మున్సిపాలిటీ అధ్యక్షులు వంశీ శ్రీను యాదవ్ ఆధ్వర్యంలోఎమ్మార్వోకువినతిపత్రం అందజేత,తెలంగాణ రాష్ట్రంలోనినిరుద్యోగులసమస్యలు తీర్చడంలోరాష్ట్రప్రభుత్వం విఫలమైందనిశంషాబాద్బీజేవైఎంమేకల ఆనంద్ ముదిరాజ్ అన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగుల సమస్యలపైనీళ్ళు, నిధులు నియామకాలు అంటూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుంచి నేటి వరకు నియామకాలు విషయంలో నిరుద్యోగులు మోసానికి గురవుతున్నారని ఆరోపిస్తూ ... గత టిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపించినట్లుగానే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అదే తీరుతో వివాహరిస్తుందని, ప్రభుత్వాల మోసాలను ఎండగడుతూ తెలంగాణ యువత తరపున, నిరుద్యోగుల తరపున బీజేవైఎం గత కొన్ని సంవత్సరాలుగా నిరంతర పోరాటాలు చేసింది. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల పెడచెవిన పెడుతూ నియంతృత్వ పోగడాలకు దారి తీస్తుంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల అవలంబిస్తున్న తీరును మార్చుకొని నిరుద్యోగులకు న్యాయం చేయాలని ఎమ్మార్వో నాగమణి కొప్పెర గారికి వినతి పత్రం అందజేస్తూ వివరించారు.నిరుద్యోగుల సమస్యలను పలు అంశాలపై స్పష్టంగా వివరించారు. అందులో భాగంగానే గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో 1:100 ప్రకారం క్వాలిఫై చేయాలి, గ్రూప్ – 2, గ్రూప్– 3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలి,25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలి. ప్రస్తుత డీఎస్సీ పరీక్ష తేదీలను పోస్ట్ పోన్ చేసి నూతన తేదీలను ప్రకటించాలి,అన్ని నియామకాల్లో మహిళా అభ్యర్థులకు 33% రిజర్వేషన్ కేటాయించాలి,పోలీసు కానిస్టేబుల్ నియామకాల్లో అభ్యర్థులకు అన్యాయం చేస్తున్న జీవో నెంబర్. 46ను వెంటనే రద్దు చేయాలి,జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. లేనియెడల రానున్న రోజుల్లో నిరుద్యోగుల సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గోవర్ధన రెడ్డి,సిద్దుముదిరాజ్ రాహుల్,వీరేందర్ రెడ్డి,ప్రదీప్,నార్సింగ్,శ్యాంమ్,ముదిరాజ్,మల్లేష్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ రేస్ లో ఏలేటి మహిపాల్ రెడ్డి

## యువతను ప్రొత్సహించాలనే సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన....

## జువ్వాడి బ్రదర్స్ అండదండలతో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి రేసులో ముందు



**మన సాక్షి గొంతుక ప్రతినిధి, కోరుట్ల**

కోరుట్ల మార్కెట్ కమిటీ తదుపరి చైర్మన్ ఎవరనే దానిపై ఆసక్తి నెలకొంది. చైర్మన్ పదవి జనరల్ క్యాటగిరీ కావడంతో పలువురు ఆశావాహులు ఈ పదవిని ఆశీస్తున్నారు. ముఖ్యంగా ఈ రేసులో కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి పేరు వినిపిస్తోంది. జువ్వాడి నర్సింగరావు, కృష్ణారావు శిష్యుడిగా నియోజకవర్గ స్థాయిలో మంచి పేరు సంపాదించుకున్నారు ఏలేటి మహిపాల్ రెడ్డి.ప్రస్తుతం ఆయన పేరు ఇపుడు ప్రముఖంగా వినిపిస్తోంది. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి రేసులో ఆయన ముందు వరుసలో ఉన్నారు. యువతను ప్రొత్సహించాలనే సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన.. జువ్వాడి బ్రదర్స్ అండదండలతో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి రేసులో ముందున్నారు.కష్టకాలంలో తోడుగా...కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్న కూడా ఏనాడు పార్టీని వీడలేదు. ఇతర పార్టీల ప్రలోభాలకు లొంగకూండా కాంగ్రెస్ కోసం కష్టపడి పనిచేస్తున్నారు ఏలేటి మహిపాల్ రెడ్డి. జువ్వాడి బ్రదర్స్ కు వెన్నంటే ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో జరిగిన బై ఎలక్షన్ నుంచి పార్టీ కోసం పనిచేస్తూ వస్తున్నారు. దివంగత నేత,మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ ని ఆదర్శంగా తీసుకొని పార్టీ కోసం పనిచేస్తున్నారు. జువ్వాడి నర్సింగరావు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతిసారి ఆయనకు వెన్నంటే ఉండి.. నమ్మిన బంటుగా పేరు తెచ్చుకున్నారు. వారి ఆశీర్వాదంతోనే కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. అప్పటి నుంచి నియోజవర్గంలోని నాలుగు మండలాలైన కోరుట్ల, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మెట్ పల్లిలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పార్టీ బలోపేతానికి కృషి చేశారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను ఎత్తిచూపుతూ.. ర్యాలీలు, ఆందోళనలు చేశారు. సేవా కార్యక్రమాలు...గతంలో కాంగ్రెస్ అధికారంలో లేకపోయిన పీసీసీ నిర్వహించే అన్ని కార్యక్రమాల్లో పాల్గొని నిరసనలు తెలిపేవారు. ఎన్ని కేసులు పెట్టినా భయపడకుండా పార్టీ కోసం పనిచేస్తూ వస్తున్నారు మహిపాల్ రెడ్డి. మరోవైపు కరోనా సమయంలో.. అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కరోనా టైంలో బయటకు రావాలంటే భయపడిపోయేవారు. కానీ మహిపాల్ రెడ్డి మాత్రం.. పేదలకు ఆహారం అందించి పలువురికి ఆదర్శంగా నిలిచారు. అలాగే అనేక మందికి ఆదుకున్నారు.ప్రస్తుతం చైర్మన్ పదవి రేసులో మండల అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ నేత సత్యనారాయణ పేరుమాళ్ల ఉన్నారు. అయిన కూడా పార్టీ కోసం ఇన్నేళ్లుగా పనిచేస్తున్న మహిపాల్ రెడ్డికే మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కుతుందని కాంగ్రెస్ నాయకులు గుసగసలాడుతున్నారు. మరోవైపు మహిపాల్ రెడ్డి సైతం తాను పార్టీ కోసం చేసిన సేవలను గుర్తించి.. చైర్మన్ పదవి తనకే వస్తుందని అశాభావం వ్యక్తం చేస్తున్నారు.













# ఎన్.హెచ్.ఆర్.సి వాజేడు మండల కమిటీ నియామకం

నూతన కమిటీని ప్రకటించిన జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు

మండల అధ్యక్షులుగా ముత్తేబోయిన మహేందర్,ప్రధాన కార్యదర్శిగా ముల్కనూరి శివాజీ,అధికార ప్రతినిధిగా చంద్రశేఖర్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/వాజేడు (ములుగు జిల్లా):



Mutheboina Mahendar



Mulakanuri Shivaji

జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశాల మేరకు వాజేడు మండల కమిటీని ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు మంగళవారం ప్రకటించారు.మండల కమిటీ అధ్యక్షులుగా ముత్తేబోయిన మహేందర్,ప్రధాన కార్యదర్శిగా ముల్కనూరి శివాజీ,అధికార ప్రతినిధిగా గౌరారపు చంద్రశేఖర్ లను నియమిస్తున్నట్లు తెలిపారు.ప్రజలకు,ప్రభుత్వానికి వారధిగా ఉంటూ అవినీతి అక్రమాలకు తావు లేకుండా పేద ప్రజల సమస్యల పరిష్కారం ధ్యేయంగా ఏర్పడిన జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర,జిల్లా కమిటీల ఆదేశాల మేరకు పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా నియామకమైన వాజేడు మండల కమిటీ అధ్యక్షులు మహేందర్ మాట్లాడుతూ తనపై ఇచ్చిన నమ్మకాన్ని బాధ్యత ను సక్రమంగా నిర్వహిస్తామని తెలిపారు.మా నియామకానికి సహకరించిన రాష్ట్ర ఈసీ సభ్యులు గోగులమూడి హరికృష్ణ,కుంట ఏడుకొండలు,జిల్లా ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాసచారి,ప్రధాన కార్యదర్శి వేల్పుల కృష్ణయాదవ్,అధికార ప్రతినిధి మైస క్రిస్టియన్ దాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ రైతాంగా సాయుధ పోరాట యోధుడు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి రోజున జనగామ జిల్లా కేంద్రంలో దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు రావాల్సిందిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ను కలిసి ఆహ్వానించిన జనగామ పట్టణ కురుమ సంఘం నాయకులు.



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**